

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 15 మార్చి 2023 | పేజీలు : 04




# సిఎం జగన్‌తో మంత్రి ఉషాశ్రీచరణ్ భేటీ

**అనంతపురం, మార్చి 14 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమశాఖమంత్రి ఉషాశ్రీచరణ్ కలిశారు. ఇందులో భాగంగా అనంతపురం, కర్నూల్ జిల్లా సమస్యలు, ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ సరళిపై ముఖ్యమంత్రితో మంత్రులు ఉషాశ్రీచరణ్, గుమ్మనూరు జయరాం చర్చించారు. ఎటిపి 7.8.9. పోలింగ్ బ్యాలెట్లను స్ట్రాంగ్ రూములో భద్రపరిచే కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఆర్డీఒ మధుసూదన్, తదితరులు

← సిఎం జగన్‌ను కలిసిన మంత్రి ఉషాశ్రీచరణ్

నైట్ విజన్‌లో సంతృప్తి వ్యక్తం చేసిన డీఈవో 4

# రేపే ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

- ఎవరి అంచనాలు వారివే - గ్రాడ్యుయేట్స్‌లో మేమే గెలుస్తామని వైసిపి, టిడిపిల్లో ధీమా
- ఓట్ల మార్పిడితో తమకు అవకాశాలని టిడిపి, పిడిఎఫ్ ధీమా
- పాజిటివ్ ఓట్లతో టీచర్లు, గ్రాడ్యుయేట్ల స్థానాలు మేమే గెలుస్తామని వైసిపి అంచనా...




పోలింగ్ బ్యాలెట్లను స్ట్రాంగ్ రూములలో భద్రపరిచే కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఆర్డీఓ మధుసూదన్ తదితరులు

**అనంతపురం,మార్చి 14, ప్రభాతవార్త బ్యూరో:**

పశ్చిమ రాయలసీమ టీచర్లు, గ్రాడ్యుయేట్స్ శాసన మండలి ఎన్నికలకు సంబంధించి గురువారం ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అంతపురంలోని జెఎన్‌టియు కళాశాలలో జరిగే ఓట్ల లెక్కింపుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఓట్ల ఫలితాలు గురువారం రాత్రికే వెల్లడయ్యే అవకాశం కనిపిస్తోంది. పట్టభద్రుల శాసన మండలి ఎన్నిలకు సంబంధించిన ఫిలితాలు వెల్లడయ్యేందుకు రెండు మూడు రోజులు సమయం పట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ఫిలితాలపై రాజకీయ పార్టీలలో ఉత్కంఠత నెలకొంది. పశ్చిమరాయలసీమ పట్టభద్రులతో పాటు ఉపాధ్యాయుల శాసన మండలి స్థానాలు రెండు తామే గెలుచుకుంటామని అందులో మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తామని వైసిపి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గ్రాడ్యుయేట్ స్థానంలో వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుస్తాడని, రెండవ స్థానంలో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మూడవ స్థానంలో పిడిఎఫ్ అభ్యర్థి నాగరాజు ఉంటాడని వైసిపి వర్గాలు చెబుతున్నాయి. టీచర్స్ ఎమ్మెల్సీకి సంబంధించి మొదటి స్థానంలోవైసిపి అభ్యర్థి రామచంద్రారెడ్డి ఉంటాడని, రెండు, మూడు స్థానాల కోసం ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, కత్తి నరసింహారెడ్డి పోటీ పడుతున్నారని వైసిపి వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే సమయంలో పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాన్ని టిడిపి అభ్యర్థి భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుచుకుంటాడని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన కత్తి నరసింహారెడ్డి గెలుచుకుంటాడని టిడిపి వర్గాలు అంచనాలు వేసి చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ పిడిఎఫ్‌కు మరో ఉపాధ్యాయ సంఘానికి మద్దతు ఇవ్వడం, ఓట్ల మార్పిడి జరగడం తదితర కారణాల వల్ల టిడిపి, పిడిఎఫ్ అభ్యర్థులు ఎన్నికల్లో గెలుస్తారని టిడిపి వర్గాలు ధీమాతో ఉన్నాయి. ఇదే సమయంలో పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా తమకు ఎక్కువ ఓట్లు వస్తాయని ఆశతో ఉన్నారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వంపై పాజిటివ్ ఓట్లు పని చేయడం వల్లే టీచర్స్ ఎమ్మెల్సీగానీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకానీ ఎక్కువ ఓట్లు పోలయ్యాయని, ఇది ప్రభుత్వ అనుకూల తీర్పు వస్తుందని వైసిపి ధీమాతో ఉంది. టీచర్స్ ఎమ్మెల్సీకి సంబంధించి ప్రైవేటు టీచర్లకు కూడా ఓటు హక్కు తామే కల్పించామని, తద్వారా మెజారిటీ ప్రైవేటు టీచర్లు తమకే ఓట్లు వేసి ఉంటారని వైసిపి వర్గాలు చెబుతున్నాయి. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ పోలింగ్ నమోదు కావడం మార్పుకు సంకేతమని, ఇది ప్రభుత్వానికి గుణపాఠంలా ఫలితాలు వస్తాయని టిడిపి వారు చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వడం ద్వారా ఓట్ల మార్పిడి జరగడం వల్ల కూడా తమకు అనుకూల ఫలితాలు వస్తాయని పశ్చిమరాయలసీమలో పిడిఎఫ్ అభ్యర్థులు గెలుస్తారని టిడిపి వారు ధీమ వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసన మండలి స్థానంలో 28,143 ఓట్లు ఉండగా, 25,884 ఓట్లు పోలై 91.96 శాతం నమోదైంది. అనంతపురం జిల్లాలో 5,564 ఓట్లకుగాను, 5,110 ఓట్లు, సత్యసాయి జిల్లాలో 3,345 ఓట్లకు గాను 3104 ఓట్లు, కర్నూలు జిల్లాలో 5,391 ఓట్లకుగాను, 4,868 ఓట్లు పోలయ్యాయి. నంద్యాల జిల్లాలో 4,426 ఓట్లకుగాను, 4,161 ఓట్లు, వైఎస్ఆర్ కడపజిల్లాలో 7,461 ఓట్లకుగాను 6,813 ఓట్లు పోలయ్యాయి. అన్నమయ్య జిల్లాలో 1958కు గాను, 1828 ఓట్లు పోలయ్యాయి. టీచర్ల ఎమ్మెల్సీకి సంబంధించి అనంతపురంలో 91.84%, శ్రీసత్యసాయి జిల్లాలో 92.71%, కర్నూలులో 90.30%, నంద్యాలలో 94.01%, వైఎస్ఆర్ కడపలో 91.31%, అన్నమయ్య జిల్లాలో 93.36% ఓట్లు పోల్ కావడం విశేషం. అదే విధంగా పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి 3,30,124 ఓట్లకుగాను, 2,44,307 ఓట్లు పోలయ్యాయి. ఇందులో పురుషులు 1,67,380 మంది కాగా, మహిళా ఓట్లు 76,923 ఓట్లు పోలయ్యాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి 74% ఓట్లు పోలయ్యాయి. ఇందులో అనంతపురం జిల్లాకు సంబంధించి 52,137 (76.29%) ఓట్లు పోలయ్యాయి. శ్రీసత్యసాయి జిల్లాలో 32,221(74.36%)ఓట్లు పోలయ్యాయి. కర్నూలు జిల్లాలో 43,944 (71.30%) ఓట్లు పోలయ్యాయి. నంద్యాల జిల్లాలో 42,303(77.01%) ఓట్లు పోలయ్యాయి. వైఎస్ఆర్ కడపజిల్లాలో 58,560 (72.01%) ఓట్లు పోలయ్యాయి. అన్నమయ్య జిల్లాలో 18,162 (73.62%) ఓట్లు పోలయ్యాయి.

## ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెక్కింపు

# రెండు, మూడు రోజులు పట్టవచ్చు

- ఓట్ల లెక్కింపు ఆషామాషీ కాదన్నది గుర్తుంచుకోవాలి - ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ సుదీర్ఘప్రక్రియ
- నిరంతరం అప్రమత్తంగా ఉండాలి - కౌంటింగ్ సిబ్బందికి సూచనలు
- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, పరిశీలకులు పోలా భాస్కర్, డాక్టర్ హరిజవహర్‌లాల్ వెల్లడి





సమావేశంలో మాట్లాడుతున్న అనంతపురం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, పరిశీలకులు డాక్టర్ హరిజవహర్‌లాల్, పోలా భాస్కర్



సమావేశానికి హాజరైన కౌంటింగ్ సిబ్బంది

**అనంతపురం, మార్చి 14 ప్రభాతవార్త బ్యూరో**

దశల వారీగా సుదీర్ఘంగా సాగే ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెకి 0్కంపు ప్రకియలో కౌంటింగ్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వుండాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం జెఎన్‌టియులో కౌంటింగ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార ్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎన్నికల పరిశీలకులు పోలా భాస్కర్, డాక్టర్ హరిజవహర్‌లాల్‌లు పాల్గొన్నారు. ఉమ్మడి కడప, అనంతపురం, కర్నూల్ జిల్లాల నుండి కౌంటింగ్‌లో పాలుపంచుకోనున్న సిబ్బంది శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓట్ల లెక్కింపులో చెల్లని ఓట్లను గుర్తించడం, ప్రాధాన్యతా ఓట్లను అభ్యర్థులకు బదిలీ చేయడం, అంతిమంగా విజేతను ప్రకటించడం వంటి అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు, మూడు రోజుల పాటు జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సిబ్బంది మానసికంగా సిద్ధంగా వుండాలన్నారు. సిబ్బందికి అనుకూలంగా వుండేందుకు రోజుకు మూడు షిఫ్టుల వారిగా కౌంటింగ్ నిర్వహించనున్నామన్నారు. అభ్యర్థులు సైతం షిఫ్టుల వారిగా కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. కడప, కర్నూల్, అనంతపురం పట్టభ ద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సిల కౌంటింగ్‌లో రిజర్వుడు సిబ్బందితో కలిసి దాదాపు 600 మంది పాల్గొననున్నారని తెలిపారు. ఎన్నికల పరిశీలకులు పోలా భాస్కర్, హరిజవహర్‌లాల్‌లు మాట్లాడుతూ కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులను సమన్వయపరుచుకుంటూ ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ గాయత్రిదేవి, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, ఆర్డీఒ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతో పిల్లల్లో ఎదుగుదల

## - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), మార్చి 14, ప్రభాతవార్త

నులిపురుగుల నివారణతోనే పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల ఉంటుందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. మంగళ వారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.వి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్బెండోజల్ బిళ్ళల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ బడిపిల్లలకు ఆల్బెండోజోల్ మాత్రలను విద్యార్థులకు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యందు ఇవ్వబడే ఆల్బెండజోల్ బిళ్ళల వలన నులిపురుగుల సంక్రమణను నిర్మూలించవచ్చని తద్వారా పోషకాహార లోపం, అనీమియాను అరికట్టవచ్చని తెలియజేశారు. కావున ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతంగా, శరీర ధృఢత్వం కలగడానికి నులిపురుగుల నివారణ తప్పనిసరి అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నులిపురుగుల నివారణ మార్చి 14తో పాటు మార్చి 18వ తేది కూడా నిర్వహించడం జరుగుతుందని, 1 నుండి 19 సంవత్సరాల లోపుగల ప్రతి ఒక్క బాల బాలికలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌సిడిఆర్‌విఎస్‌కె అధికారి డాక్టర్ నివేదిత, మండల వైద్యాధికారులు జోత్స్న, ఫణీంద్ర, సిడిపిఒ గాయత్రి, ఎంఇఒ వెంకట రమణ నాయక్, జిల్లా కో-ఆర్డినేటర్ మహేష్, రాజేష్, పాఠశాల ప్రధానో పాధ్యా యులు మోహన్ బాబు, ఉపాధ్యాయులు నగేష్, రాజేష్, సోమశేఖర్, నాగరాణి, నాగమణి, లక్ష్మణ్, వైద్య సిబ్బంది అజీజ్‌ఖాన్, సూర్యశేఖర్, పరిమళ, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



నులిపురుగుల బిళ్ళలను విద్యార్థులకు వేస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

# రాప్తాడు నియోజకవర్గ వాల్మీకి సాధికార ఫెడరేషన్ కమిటీ నియామకం

## - మీ హక్కుల కోసం మీరు చేసే పోరాటం వెనుక మేముంటాం - పరిటాల సునీత

**అనంతపురం, మార్చి 14 ప్రభాతవార్త బ్యూరో**

అధికారంలోకి రాగానే వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే అంశంపై కృషి చేస్తామని హామి ఇచ్చిన సిఎం జగన్ నాలుగేళ్లవుతున్నా ఏం చేశారని మాజీ మంత్రి పరిటాల సునీత ప్రశి ్నంచారు. రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన వాల్మీకి సాధికార ఫెడరేషన్ కమిటీని హిందూపురం పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు రంగయ్యతో కలిసి ప్రకటించారు. నియోజకవర్గం అధ్యక్షుడిగా ఆత్మకూరు మండలానికి చెందిన గుజ్జల ఓబుళపతి, ఉపాధ్యక్షులుగా చెన్నేకొత్తపల్లికి చెందిన లింగమయ్య, కొడిమి బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా తగరకుంటకు చెందిన రాజ్‌కుమార్, అధికార ప్రతినిధులుగా కనగానపల్లి దాసరి నారాయణస్వామి, ఆత్మకూరు మండలం గొరిదిండ్లకు చెందిన రాము, రామగిరి మండలం మాదాపురంకు చెందిన జయసింహా, రాప్తాడుకు చెందిన పసల ఆదినారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా పుల్లలరేవుకు చెందిన బోయ అక్కులప్ప, రామగిరి చెర్లోపల్లికి చెందిన బోయ వెంకప్ప, కార్యదర్శులుగా చెన్నేకొత్తపల్లి మండలం చిన్నపరెడ్డిపల్లికి చెందిన నారాయణప్ప, రాప్తాడుకు చెందిన నాగభూషణంలను నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు పరిటాల సునీత కొన్ని సూచనలు చేశారు. తెలుగుదేశం పార్టీలో బోయలకు ఎంత మేలు జరిగింది, ఈ ప్రభుత్వం వచ్చాక ఏం చేశారన్నది పెద్దఎత్తున జనంలోకి తీసుకెళ్లాలన్నారు. జిల్లాలో ఒక ఎంపి స్థానం, జెడ్‌పిచైర్‌పర్సన్ స్థానం ఇచ్చినా ఏం ప్రయోజనం అని నిలదీశారు. అధికారం అంతా వారి వద్ద పెట్టుకుని కేవలం పదవులు ఇస్తే ఏంటి ప్రయోజనం అన్నారు. బోయ కార్పోరేషన్ ఏర్పాటు చేసినా ఇంత వరకు ఏమైనా విధులు ఇచ్చారా అని ప్రశ్నించారు. వాల్మీకుల రిజర్వేషన్ల పట్ల గత ప్రభుత్వ హయాంలోనే నివేదిక ఇచ్చారన్నది గుర్తు చేశారు. ప్రొఫెసర్ సత్యపాల్ కమిటీ నివేదిక మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. ఇప్పుడు మళ్లీ కొత్తగా కమిటీ ఏర్పాటు చేసి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఇది బోయలను మోసం చేయడం కాదా అని నిలదీశారు. ఇలాంటి ఎన్నో అంశాలను నియోజకవర్గంలో బోయల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.



నియామకపత్రం అందచేస్తున్న పరిటాల సునీత

# టీచర్లు కూడా నైట్ విజన్ కార్యక్రమం నిర్వహించాలి

## - రాజేంద్ర నగరపాలక ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

అనంతపురం న్యూటౌన్, మార్చి 14 ప్రభాతవార్త

నగరంలోని రాజేంద్ర నగరపాలక ఉన్నత పాఠశాలను మంగళవారం అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి యం.సాయిరాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లోకి వెళ్ళి విద్యార్థుల వర్క్, నోట్ బుక్‌లను పరిశీలించి టీచర్లు ఎప్పటికప్పుడు కరెక్షన్ చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే బై జ్యూస్ ట్యాబులను పరిశీలించగా కొందరు విద్యార్థులు వాడకపోవడంతో ఎందుకు వాడటంలేదని ఆరా తీసి సమస్యను వెంటనే పరిష్కరించారు. ఆ తర్వాత హెచ్‌ఎం ఛాంబర్‌కి వెళ్ళి అక్కడ విద్యార్థుల, టీచర్ల అటెండెన్స్‌ని పరిశీలించారు. కొందరు విద్యార్థులు పాఠశాలకు తరుచు గైర్హాజరు అవుతుండటాన్ని గుర్తించి ఎందుకు రావడం లేదని హెచ్‌ఎంని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సంబంధించి గత రెండు వారాల అటెండెన్స్ రిపోర్టు తనకు అందజేయాలని డీఈవో హెచ్‌ఎంని ఆదేశించారు. అలాగే ఏ సబ్జెక్ట్‌కి ఎంత మంది టీచర్లు ఉన్నారని, కొందరు టీచర్లు సిఎల్ పెట్టడంతో ఎందుకు పెట్టారని ఆరా తీశారు. ఆ తర్వాత అందరి టీచర్లను పిలిచి వారి డైరీని క్షుణంగా పరిశీలించారు. టీచర్ల డైరీలు అప్‌డేట్ లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అకడమిక్ క్యాలెండర్ ఉందా? లేదా? అని, పాఠశాల యాక్షన్ ప్లాన్ ఉందా? లేదా? అని, విద్యార్థులు అంతా మధ్యాహ్న భోజనం తింటు న్నారా? లేదా అని హెచ్‌ఎంని అడిగి తెలుసుకున్నారు. గత ఎడాది పదో తర గతి ఫలితాలు ఎంత వచ్చాయో తెలుసా? అని, ఈ సారి ఫలితాలు పెంపుకోసం నైట్ విజన్‌లు నిర్వహిస్తు న్నా మని, టీచర్లు పాఠాలు చెప్ప డమే కాకుండా నైట్ విజన్ కూడా నిర్వహిం చాలని, నైట్ విజన్ అదనపు పని అనుకో కూడదని, ఫలి తాలు పెంపుకోసం చేయాలన్నారు. బై జ్యూస్ ట్యాబులను విని యోగి స్తున్నారా? లేదా? అని టీచర్లు ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే ట్యాబులను ఖచ్చితంగా వినియోగిస్తామని 8వ తరగతి విద్యార్థులతో ప్రతిజ్ఞ కూడా చేయించాలన్నారు. పాఠశాలలో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దుకోవాలని, లేని పక్షంలో చర్యలు తప్పవు అని హెచ్‌ఎంని, టీచర్లను డీఈవో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసి ఈబి సెక్రెటరీ లోకేశ్వరరెడ్డి, ఏపివో నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



టీచర్ల డైరీలను పరిశీలిస్తున్న డీఈవో యం.సాయిరాం

# నిమిషం ఆలస్యమైతే నో ఎంట్రీ

## నేటి నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం ఏర్పాటు పూర్తి చేసిన జిల్లా అధికారులు

**అనంతపురం న్యూటౌన్, మార్చి 14 ప్రభాతవార్త**

ఈనెల 15వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 63,090 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. అనంతపురం జిల్లాలో 60 కేంద్రాల్లో 41, 186 మంది పరీక్షలు రాయనున్నారు. వీరిలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 17,319 మంది, ఒకేషనల్ విద్యార్థులు 1280 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 20,977 మంది, ఒకేషనల్ విద్యార్థులు 1608 మంది విద్యార్థులు ఉన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో 39 కేంద్రాల్లో 21,904 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 8299 మంది, ఒకేషనల్ విద్యార్థులు1008 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 11,169 మంది, ఒకేషనల్ విద్యార్థులు 1428 మంది విద్యార్థులు ఉన్నారు. అన్ని పరీక్షల కేంద్రాల్లోనూ సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి మాస్ కాఫీయింగ్‌లు జరగకుండా ఐదు ఫ్లయింగ్, పది సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశారు. డిఈసి మెంబర్లు, హైపర్ కమిటీ మెంబర్లు, జిల్లా అబ్జర్వర్ పరీక్షల కేంద్రాలను తనిఖీ చేయనున్నారు. పరీక్షలు రాయడానికి వచ్చే విద్యార్థులకు బల్లలు, లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యం ఏర్పాటు చేశారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. పరీక్షలు జరిగే పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేస్తామని, పరీక్షలు ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆర్‌ఐవో సి.సురేష్ బాబు తెలిపారు.



### విద్యార్థులకు సూచనలు :

విద్యార్థులు పరీక్ష సమయానికి 30 నిమిషాల ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. అంటే ఉదయం 8:30 గంటలకు చేరుకోవాలి. పరీక్ష కేంద్రంలో సిట్టింగ్ ప్లాన్ ఐదు లేక ఆరు ప్రదేశాలలో ప్రదర్శిస్తారు. విద్యార్థులు ఎక్కడ కూడా గూమికూడకూడదు. పరీక్ష కేంద్రంలోనికి వచ్చిన వెంటనే తమకు కేటాయించిన పరీక్షాహాల్‌లోకి వెళ్ళా. విద్యార్థులు సెల్ ఫోన్స్, క్యాలికేటర్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష హాలులోనికి తీసుకెళ్ళకూడదు. అంతే కాకుండా ప్రతి పరీక్ష కేంద్రంలో మెడికల్ సిబ్బందిని నియామించడం జరిగింది. ఏపిఎస్ఆర్‌టిసి వారి సహకారంతో ప్రతి పరీక్ష కేంద్రానికిబస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, విద్యార్థులకు ఏ చిన్న సమస్య ఎదురైనా అనంతపురం జిల్లా ఆర్‌ఐవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెం: 08554 277626కి ఫిర్యాదు చేయాలి.

# జీతం ఇవ్వమని అడిగితే అసభ్యకరంగా మాట్లాడారు

**-ప్రైవేటు స్కూల్ కరస్పాండెంట్‌పై ఉపాధ్యాయినుల పిర్యాదు**



సీఐ వి.హరినాథ్‌కు పిర్యాదు చేస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయురాలు

**ఉరవకొండ, మార్చి 14 ప్రభాతవార్త :** మేము ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్నామని తమకు రావాల్సిన 5 నెలల జీతం ఇవ్వమని అడిగితే మా పాఠశాల కరస్పాండెంట్ నడిరోడ్డులో ఆడవారని కూడా చూడకుండా అసభ్యకరంగా మాట్లాడా రని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సదరు పాఠశాలలో ఉపాధ్యాయినులుగా పనిచేస్తున్న బి.రామాంజినమ్మ, కె.గౌరి మంగళవారం పోలీస్ స్టేషన్‌లో సీఐ వి.హరినాథ్‌కు రాతమూలకంగా పిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలని డబ్బులు ఇస్తే వద్దని తిరిగిచ్చేశామని ఈక్రమంలోనే సోమవారం ఓటు వేయడానికి వచ్చిన సమయంలో మరొక వ్యక్తితో కలిసి ఆయన అసభ్యకరంగా మాట్లాడారన్నారు. పైగా 10వ తరగతి విద్యార్థులు పాస్ అయితే జీతం ఇస్తాం లేకుంటే ఇవ్వనని స్కూల్‌లో కఠినంగా మాట్లాడుతున్నారని వాపోయారు. పనిచేసినందుకు మాకు రావాల్సిన జీతం ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

# ఉరవకొండ డిపోను తనిఖీ చేసిన ఆర్టీసీ ఆర్ఎం

**-గ్యారేజీ సిబ్బంది, కండక్టర్లకు పలు సూచనలు**



డిపోలోని గ్యారేజీ కార్మికులకు సూచనలిస్తున్న ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని

**ఉరవకొండ, మారి 14 ప్రభాత వార్త :** ఉరవకొండ ఆర్టీసీ డిపోను మంగళవారం సంస్థ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని తనిఖీ చేశారు. ఆయన డిపోలోని గ్యారేజీను సందర్శించి కార్మికులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. బస్సుల్లో సాంకేతిక లోపాలతో ప్రయాణీకులు ఇబ్బందులు పడకుండా బస్సు కండీషన్లను గ్యారేజీలోనే పూర్తిస్థాయిలో పరీక్షించాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తినపుడు ఆ సమస్య మరొకమారు తలెత్తకుండా పూర్తిగా పరిష్కరించాలన్నారు. అనంతరం బస్టాండ్‌ను సందర్శించిన ఆయన కార్గో పార్సిల్ సర్వీసుపై కండక్టర్లతో సమీక్ష నిర్వహించారు. పార్సిల్ రవాణా మరింత మెరుగుపడాలని వినియోగదారుల నమ్మకం చురగొనేలా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రైవేటు పార్సిల్ సర్వీసుల కంటే వినియోగదారులు ఆర్టీసీ కార్గో సర్వీసునే ఎక్కువగా వినియోగించుకునేలా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బాలాజీ దయాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఆర్డినో సాఫ్ట్‌వేర్ ఉపయోగంపై వర్క్‌షాప్

**-అవగాహన కల్పించిన ప్రత్యేక శిక్షకులు పవన్‌కుమార్‌రెడ్డి, రాఘవేంద్ర**



వర్క్‌షాప్‌లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మార్చి 14 ప్రభాత వార్త :** మండల పరిధిలోని చిన్న ముష్టూరు గ్రామం లోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళా శాలలో మంగళవా రం ఆర్డినో సాఫ్ట్‌వేర్ ఉపయోగంపై ప్రత్యేక వర్క్‌షాప్ జరిగింది. ప్రత్యేక శిక్షకులు పవన్‌కుమార్‌రెడ్డి, రాఘవేంద్రలు 5వ సెమిస్టర్ డిప్లొమో ఇన్ ఎలక్ట్రికల్, అండ్ ఎలక్ట్రినిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆర్డినో సాఫ్ట్‌వేర్ వినియోగంపై కూలంకుశంగా వివరించారు. సాఫ్ట్‌వేర్‌పై మంచి అవగాహన కలిగివుంటే విద్యార్థులు సృజనాత్మకత, సాంకేతిక విజ్ఞానముతో కూడిన ప్రాజెక్టులు తయారు చేయవచ్చని దీనివల్ల మానవాళికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ కె.అశ్రాప్ అలీ, ట్రిపుల్ యియియి శాఖాధిపతి వై.సురేష్‌బాబు మాట్లాడుతూ వర్క్‌షాప్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులు టెక్నికల్ ప్రాజెక్టులు తయారు చేయగలుగుతారని అన్నారు. ఈ సందర్భంగా శిక్షకులు పవన్‌కుమార్‌రెడ్డి, రాఘవేంద్రలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ యియియి అధ్యాపకులు పి.చంద్రంబాబు, జి.రాజేష్‌కుమార్, జి.సురేష్, పి.అనీల్, జి.చంద్రమోహన్, పి.వి.చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అల్బెండజోల్ మాత్రల పంపిణీ:** నూలిపురుగుల నివారణకోసం కళాశాలలో విద్యార్థులకు అల్బెండోల్ మాత్రలను మంగళవారం అధికారులు పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగుల నివారణ దినం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కె.అశ్రాప్ అలీ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జరుగగా ట్రిపుల్ యియియ శాఖాధిపతి వై.సురేష్‌బాబు, డి.సి.యి శాఖాధిపతి ఎస్.సులోచన, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.వెంకటేష్‌నాయక్, సాధారణ శాఖాధిపతి ఎస్.అలీహాప్ హుసేన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ కాన్ఫరెన్స్, ట్రైనింగ్‌కు ఎంపికైన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉప్పర ధనుంజయ

**-నేడు, రేపు ఢిల్లీలో జరుగున్న కార్యక్రమాలు**



జాతీయ కాన్ఫరెన్స్, శిక్షణకు ఎంపికైన అధ్యాపకుడు ఉప్పర ధనుంజయ

**ఉరవకొండ, మార్చి 14 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో ఈనెల 15, 16 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న నేషనల్ కాన్ఫరెన్స్, ట్రైనింగ్‌కు అనంతపురం ఎస్.కె.యూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో సీఎస్సీ అధ్యాపకులుగా, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఉరవకొండకు చెందిన ఉప్పర ధనుంజయ ఎంపికయ్యారు. ఈ మేరకు ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ యం.రామక్రిష్ణ నుండి సమాచారం అందగానే మంగళవారం ఆయన ఢిల్లీ బయలుదేరారు. నేషనల్ కాన్ఫరెన్స్, ట్రైనింగ్‌కు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి 75 మంది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లను ఎంపిక చేయగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన 10 మందిలో ఉప్పర ధనుంజయ ఉండటం విశేషంగా చెప్పాలి. ఈ సందర్భంగా ఉప్పర ధనుంజయ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ అరుదుగా లభించే ఈ అవకాశం తనకు రావడం సంతోషంగా ఉందని కాన్ఫరెన్స్, ట్రైనింగ్‌లో అనుభవజ్ఞులు చెప్పే విషయాలను మననం చేసుకొని జాతీయ సేవా పథకం ద్వారా ప్రజా ఉపయోగ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయడం జరుగుతుందన్నారు.

# ప్రైవేటు సంస్థలో ఉద్యోగాలకై ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆన్‌లైన్ రాత పరీక్ష

**-హాజరైన 11 మంది ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు**



ఆన్‌లైన్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

**ఉరవకొండ, మార్చి 14 ప్రభాతవార్త :** ఎఫ్రోట్రానిక్స్ ప్రైవేటు లిమిటెడ్ అనే సంస్థ ఉద్యోగాల కల్పన కోసం మంగళవారం నిర్వహించిన ఆన్‌లైన్ రాత పరీక్షకు మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 5వ సెమిస్టర్ డిప్లొమో ఇన్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చదువుతున్న 11 మంది విద్యార్థులు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాప్ అలీ, శిక్షణ, ప్రాంగణ నియామకాధికారి కె.అలీహాప్ హుసేన్, ట్రిపుల్ యియియి శాఖాధిపతి వై.సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొబైల్ ఫోన్ ద్వారా ఈ పరీక్ష జరుగగా 190 ప్రశ్నలకు 45 నిమిషాల్లో విద్యార్థులు సమాధానాలు రాశారని వారిని అభినందించారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పించడం మా బాధ్యతని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఉచిత శిక్షణ ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల

**-జాబితాను విడుదల చేసిన ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప**



ఫలితాలు విడుదల చేస్తున్న ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప, నిస్వార్ధ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ ఇతర ఉపాధ్యాయులు

**ఉరవకొండ, మార్చి 14 ప్రభాతవార్త :** నవోదయ, సైనిక్ స్కూల్, ఎన్ఎంఎంఎస్, ఏపీఆర్ జేసీ, పాలిసెట్, ఆర్జీటీ సెట్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడానికి గాను నిస్వార్ధ, అభయ ఫౌండేషన్ సంయుక్తంగా ఫిబ్రవరి 26న నిర్వహించి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. పట్టణంలోని మండల వనరుల కేంద్రంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప నిస్వార్ధ సంస్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్, ఇతర ఉపాధ్యాయులతో కలిసి జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా తాటికొండ వెంకట్ మాట్లాడుతూ 4వ తరగతి విద్యార్థులు 40 మందిని 16 నెలల నవోదయ, సైనిక్ స్కూల్, గురుకుల శిక్షణ కోసం, 7వ తరగతి విద్యార్థులు 40 మందిని 16 నెలల ఎన్ఎంఎంఎస్ ఉచిత శిక్షణ కోసం, 10వ తరగతి విద్యార్థులు 60 మందిని ఏపీఆర్‌జేసీ, పాలిసెట్, ఆర్జీటీ సెట్ శిక్షణ కోసం కేవలం మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. వీరికి విలువలతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మంచి సంస్కార విద్యావంతులుగా, ప్రకృతికి. సమాజానికి ఉపయోగపడేవిధంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఆయన వివరించారు.

# గ్రాడ్యుయేట్ ఓటరు మహాశయులకు కృతజ్ఞతాభివందనాలు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ

**మడకశిర మార్చి 14 ప్రభాతవార్త;** శాసనమండలి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో 13వతేది సోమవారం జరిగిన ఓటింగ్‌లో పాల్గొని తమ పవిత్రమైన ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగ,ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఓటర్లందరికి మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ కృతజ్ఞతాభివందనాలను తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ ఈరణ్ణ మాట్లాడుతూ తమ అమూల్యమైన ఓటును తెలుదుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి 1వ ప్రాధాన్యత, 2వ ప్రాధాన్యత ఓటు వేసిన వారందరికి ధన్యవాదనలను తెలిపారు. ఈ ఎన్నికల్లో విశేషంగా కృషిచేసిన అగళి,అమరాపురం,రోళ్ల, గుడిబండ మరియు మడకశిర తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.మడకశిర మండలం నందు 1528 మంది తమ ఓటును నమోదుచేసుకొన్నారని అందులో 1223 మంది ఓటు హక్కును వినియోగించుకొని గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో సరికొత్త రికార్డు నెలకొల్పారని గత ఎన్నికల్లో పోల్చితే ఇది చాలా అధికమని ఇది ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతకి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు ఎల్లొటి ఆదినారాయణ, అశ్వత్తామప్ప, ప్రకాష్, మాజీ మండల కన్వీనర్ రామాంజినేయులు, క్రిష్టప్ప,నరేష్, శ్రీనివాసలు, ఈశ్వర్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బళ్లారిలో బీజేపీ విజయసంకల్ప రథ యాత్రకు ఘనస్వాగతం

**బళ్లారి, మార్చి14, ప్రభాతవార్త ;** 2023 కర్ణాటక విధానసభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన విజయసంకల్ప యాత్ర మంగళవారంనాడు సాయంత్రం 5 గంటలకు బళ్లారి రూరల్ క్షేత్రం పరిధిలోని టీబీ శానిటోరియం, కౌల్‌బజార్ ప్రాంతాలకు చేరుకుంది. ఈ సందర్భంగా భారీ రోడ్ షో జరపగా, రథయాత్రలో వచ్చిన అస్సాం ముఖ్యమంత్రి డా.హిమంత్‌బిశ్వశర్మ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నళీన్‌కుమార్ కటీల్, జిల్లా మంత్రి బి.శ్రీరాములు తదితరులకు దారి పొడగునా బీజేపీ కార్యకర్తలు, నాయకులు బృహత్ గజమాలలతో సాదరంగా ఆహ్వానం పలికారు. కౌల్‌బజార్‌కు చెందిన బీజేపీ కార్పొరేటర్ గోవిందరాజులు తన వందలాది మంది అనచరగనంతో వార్డు మహిళలు, యువకులు రోడ్డుకు ఇరువైపులా నిలబడి రథ యాత్రపై పూలు జల్లుతూ నాయకులకు ఘన స్వాగతం పలకడం కనిపించింది. జిల్లా మంత్రి బి.శ్రీరాములు విజయసంకల్ప రథ యాత్ర ద్వారా ప్రజలకు బీజేపీ ప్రభుత్వ సాధన గురించి తెలియజెప్పడం జరుగుతుందన్నారు. నవకర్ణాటక స్థాపనకు, సమగ్రాభివృద్ధికి తిరిగి బీజేపీకే ఓటు వేసి గెలిపించి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మీపై ఉన్నదని, రథయాత్రకు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు నళీన్‌కుమార్‌కటీల్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల వ్యవధిలో రాష్ట్రంలో బీజేపీ చేపట్టిన అభివృద్ధి పనులు గతంలో ఏ ప్రభుత్వం చేయలేదని, మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు బీజేపీకి మరొకసారి అవకాశమివ్వాలని చెప్పారు. బళ్లారి ఎంపీ వై.దేవేంద్రప్ప, ఎమ్మెల్సీ వై.ఎం.సతీష్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధరాజు, కర్ణాటక జౌళి అభివృద్ధి సంస్థ అధ్యక్షులు జి.విరుపాక్షిగౌడ, పార్టీ బళ్లారి విభాగం ఇన్‌చార్జి సిద్దేష్‌యాదవ్, చంద్రశేఖర్‌పాటిల్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు గోనాళ్ మురహరగౌడ, మాజీ ఎంపీ జె.శాంత, మాజీ ఎమ్మెల్యే సురేష్‌బాబు, స్థానిక నాయకులు, వేలాది సంఖ్యలో సార్వజనికులు రోడ్‌షోలో పాల్గొని బీజేపీ నాయకులకు అభివాదం తెలిపారు.



బళ్లారిలో బీజేపీ విజయసంకల్ప రథ యాత్రలో రోడ్ షో జరిపిన అస్సాం సీఎం డా.హిమంత్‌బిశ్వశర్మ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నళీన్‌కుమార్ కటీల్

# ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**-ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి**



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డిఇఓ మీనాక్షి



**కొత్తచెరువు, మార్చి 14, ప్రభాతవార్త**

10వ తరగతి విద్యార్థులకు ఇది కీలక సమయమైన, పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఇష్టపడి చదివి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని డిఇఓ మీనాక్షి కోరారు. మంగళవారం పుట్టపర్తి మండల పరిధిలోని బీడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థుల వారి స్వగృహాలను నైట్ విజిట్‌లో భాగంగా రాత్రి 07 గంటల సమయంలో సందర్శించి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎలా చదువుతున్నారన్న విషయాన్ని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు తగు సూచనలిచ్చి పిల్లలు మంచిగా చదివే విధంగా సౌకర్యాలు సమకూర్చాలని తెలియజేశారు.

# నేటి నుండి ఇంటర్ పరీక్షలు

**కొత్తచెరువు, మార్చి 14, ప్రభాతవార్త**

కొత్తచెరువు మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల ఎ సెంటర్, శివసాయి జూనియర్ కళాశాల బి సెంటర్లుగా ఇంటర్ పరీక్షలను బుధవారం నుండి నిర్వహించనున్నారు. ఎ సెంటర్ నందు మొదటి సంవత్సరం విద్యార్థులు 352 మంది, గురువారం నుండి 385 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అలాగే బిసెంబర్ నందు 370 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 425 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మూడు మండలాల్లోని 8 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

# కల్తీ ఆహారం నుండి ప్రజలను కాపాడండి

**-రాష్ట్ర వినియోగదారుల సమాఖ్య చైర్మన్ సురేష్‌కుమార్**

**పుట్టపర్తిరూరల్,మార్చి 14, ప్రభాతవార్త**

జిల్లా ఏర్పడి సంవత్సరం పూర్తీ కావస్తున్నా ఇంకా ఆహార తనిఖీ అధికారులు పూర్తీ స్థాయిలో విధులు నిర్వర్తించకపోవడంతో సత్యసాయి జిల్లా వ్యాప్తంగా చిన్నచిన్న హోటళ్ళు, పెద్ద హోటళ్ళు, ఫాస్టు ఫుడ్ సెంటర్లు, ఛాట్ బండ్లు, బేకరీలు అధిక సంఖ్యలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నాయని, కల్తీ ఆహారం నుండి ప్రజలను కాపాడాలని రాష్ట్ర వినియోగదారుల సమాఖ్య చైర్మన్ జి.సురేష్‌కుమార్ ఓ ప్రకటనలో కోరారు. జంక్ ఫుడ్ వల్ల పిల్లలు సైతం క్యాన్సర్ బాధపడుతున్నారని, మధ్యవయస్సులో సైతం గుండెపోటు మరియు రక్తపోటు తదితర వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా ప్రపంచ, వ్యాప్తంగా టేస్టింగ్ సాల్ట్‌ను పూర్తిగా నిషేధించడం జరిగిందని, అయితే మన దేశంలో బహిరంగ మార్కెట్‌లో చిన్నచిన్న దుకాణాలలో సైతం టేస్టింగ్ సాల్ట్ అమ్ముతున్నారన్నారు. ఈ టేస్టింగ్ సాల్ట్ వలన ఎన్నో రోగాలు, క్యాన్సర్ వ్యాధులు సంభవిస్తాయని, అలాగే తినుబండారాలలో రకరకాల రంగులతో కూడిన నమూనాలు వాడడం వల్ల పిల్లల ఆరోగ్యాలు చెడిపోతున్నాయని, నాసిరకం నూనెలు, వాడిన నూనెలు పదేపదే వాడడం వల్ల మరింత అనారోగ్యం పాలౌతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని శ్రీ సత్యసాయి జిల్లా నుండి కల్తీ ఆహారాన్ని లేకుండా చేయాలని కోరారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



మృతి చెందిన సుదర్శన్ రెడ్డి(32)

**కొత్తచెరువు, మార్చి 14, ప్రభాతవార్త**

కొత్తచెరువు, బుక్కపట్నం మార్గమధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ లింగన్న తెలిపిన వివరాల మేరకు బుక్కపట్నం మండలం చిలకలగడ్డ పల్లి గ్రామానికి చెందిన లక్ష్మిరెడ్డి కుమారుడు సుదర్శన్ రెడ్డి (32) పెనుకొండలోని కియా కంపెనీ నందు సవేరా ఆసుపత్రి సిబ్బందిగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో దినచర్యలో భాగంగా పెనుకొండకు వెళుతుండగా బుక్కపట్నం చెరువు కట్టపై నడిమి కొండ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందినట్లు తెలుస్తున్నది. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. వెంటనే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# విజయవంతమైన నులి పురుగుల నివారణ దినం

**-రాకెట్ల హైస్కూల్‌లో అల్బెండజోల్ మాత్రలు వేసి ప్రారంభించిన వైద్యాధికారి**



రాకెట్ల జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్

**ఉరవకొండ, మార్చి 14 ప్రభాతవార్త :** జాతీయ నులిపురుగుల నివారణ దినం విజయవంతమైంది. మండల పరిధిలోని రాకెట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్ అల్బెండజోల్ మాత్రలు వేసి కార్య క్రమాన్ని లాంఛనంగా ప్రారంభించగా పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో కార్యక్రమం కొనసాగింది. అనంతకు మునుపు పాఠశాలలో అవగాహన కార్యక్రమంలో వైద్యాధికారి వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ వివిధ రకాల పురుగులైన కొంకి పురుగులు, నుసిపురుగులు, బద్దె పురుగులు ఎలా సంక్రమిస్తాయో వివరించారు. ఈ పురుగుల గుడ్లు మట్టిలో చేరి లార్వాగా మారి మట్టిలో ఆడుకునే సమయంలో, బహిరంగ మల విసర్జన, కాలికి చెప్పులు లేకుండా తిరిగే సమయంలో పరుగుల లార్వాలు చర్మం ద్వారా శరీరంలో ప్రవేశించి అక్కడ అభివృద్ధి చెంది అనేక ఆనారోగ్య సమస్యలకు కారణమవుతాయన్నారు. డయేరియా, డిసెంట్రీ అనీమియా లాంటి వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వినియోగించాలని, బయట తిరిగే సమయంలో కాలికి చెప్పులు వేసుకోవాలని, మల విజర్జన తరువాల, భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. కాగా పీహెచ్‌సీ పరిధిలో 5,151 మంది పిల్లలకుగాను 4,760 మంది 2 నుండి 19 సంవత్సరాలలోపు వయసుగల వారికి అల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, సీహెచ్ఓ నాగరంగయ్య, సూపర్‌వైజర్ శ్రీధరమూర్తి, హైస్కూల్ హెచ్ఎం సుంకన్న, ఉపాధ్యాయులు ఇంతియాజ్ పాల్గొన్నారు.

# రాగులపాడు సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**-త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన వై.విశ్వేశ్వరరెడ్డి**



బెంగళూరులో చికిత్స పొందుతున్న రాగులపాడు సర్పంచ్ శ్రీనివాసరెడ్డిను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, మార్చి 14 ప్రభాతవార్త :** గత నెల 26న కూడేరు మండలం గొట్కూరు గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని ఆస్టర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామ సర్పంచ్ శ్రీనివాస రెడ్డిను మంగళవారం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పరామర్శించారు. శ్రీనివాసరెడ్డి ఆరోగ్య పరిస్థితులపై ఆసుపత్రి వైద్యులతో ఆరా తీసిన ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ కె.వి.రమణ, వైసీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సి.పి.వీరన్న ఉన్నారు.

# కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్

**-హరిత దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహణ**



నమూనా పరీక్ష రాస్తున్న విద్యార్థులు



విద్యార్థులకు బుక్‌లెట్ అందిస్తున్న హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్

**ఉరవకొండ, మార్చి 14 ప్రభాతవార్త :** వజ్రకరూరులోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో మంగళవారం హరిత దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ (నమూనా పరీక్ష) నిర్వహించారు. పరీక్షకు 250 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బి.మోహన్ నాయక్ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలంటే విద్యార్థుల్లో ఉండే భయాన్ని పోగొట్టి వారు పరీక్షను ప్రశాంతంగా రాయ డానికి వీలు కల్పించాలన్న ఉద్దేశంతోనే మోడల్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నా రు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, ఉపాధ్యాయులు వరలక్ష్మి, పూజ, చంద్రకళ, భార్గవి, మంజు, కీరిత, రేష్మా, కవిత, రామాంజినమ్మ పాల్గొన్నారు.

# ఇంటింటా గ్యారెంటీ కార్డుల పంపిణీ చేసిన అనిల్‌లాడ్



ఇంటింటా గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అనిల్‌లాడ్

**బళ్లారి, మార్చి14, ప్రభాతవార్త ;** రానున్న విధానసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఇంటింటా గ్యారెంటీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే అనిల్‌లాడ్ నగరంలో గ్యారెంటీ కార్డుల పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే మీరంతా ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసిన మాజీ ఎమ్మెల్యే అనిల్‌లాడ్, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్‌తో పాటు ఇంటి గృహిణికి రూ.2 వేలు ఆర్థిక సాయం, 10 కేజీల రేషన్ బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగినంత అభివృద్ధి పనులు బీజేపీ ప్రభుత్వంలో శూన్యమని, ఇదంతా మీరు చూస్తున్నారని, కాంగ్రెస్‌కు ఓటువేసి అధికారంలోకి వచ్చేలా మీరంతా సహకరించాలని పిలుపునిచ్చారు. కేపీసీసీ ప్రచారసమితి రాష్ట్ర జాయింట్ ఆర్గనైజర్ వెంకటేష్‌హెగడే 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరేంద్రకుమార్, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాంతమ్మ, దేవేంద్ర, పార్థసారథిరెడ్డి, శ్యామూల్, లక్ష్మణ్, వీరేష్, గౌళిఅనిల్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

04ATP14_04ATP14.qxd 14-03-2023 PM 11:00 Page 1



## విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ



విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ వైద్యసిబ్బంది

**ఆత్మకూరు, మార్చి 14 ప్రభాతవార్త**

జాతీయ నులిపురుగుల నిర్మూ లన కార్యక్రమంలో భాగంగా ఆత్మ కూరు మండల పరిధిలోని గ్రామా లలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలలు, అంగన్‌వాడీ కేంద్రా లలోని 1 నుండి 19 సంవత్సరాల పిల్ల లందరికి మంగళవారం అల్బె ండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్ర మంను డాక్టర్ దయాకర్ ఆత్మకూరులోని హైస్కూల్‌లో ప్రారంభిం చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో రక్తహీనత నివారించి వారి ఎదుగుదలకు ఉపయోగ పడుతుంది. పిల్లలకు చేతుల శుభ్రత, మంచి అల వాట్లు, పోషకాలు కల్గిన ఆహారం గురించి ఆరోగ్య విద్య ద్వారా తెలియ జేశా రు. మండలంలోని 6850 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయ్యడం జరిగిం దన్నా రు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ్‌ప్రసాద్, ఈఓ ఆర్డీ సత్యబా బు, హెడ్‌మాస్టర్ రాఘవయ్య, వైద్య సిబ్బంది నాగేశ్వరయ్య, మునాఫ్, చంద్రావతి, ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు జనసేనపార్టీదే..

### - పామిడిలో ఘనంగా జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవం



.రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేస్తున్న జనసైనికులు.

**పామిడి, మార్చి 14 ప్రభాతవార్త**

భవిష్యత్తు జనసేనపార్టీదే అని పవన్‌కళ్యాన్ ముఖ్యమంత్రి కావటం తధ్యమని జనసైనికులు రోషన్ జమీర్, అబ్దుల్, వేణుగోపాల్, సూ ర్య, లాలు, భాస్కర్, సల్మాన్‌ఖాన్ పేర్కొన్నారు. జనసేనపార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనం గా నిర్వహించిన జనసైనికులు ప్రభు త్వాసుపత్రిలో రోగులు, గర్భనీలు సమీపంలో ఉన్నటువంటి వికలాంగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. సినిమా నటుడుగా మంచి గుర్తింపు పొం దిన పవన్‌కళ్యాన్ జనసే నపార్టీని స్థాపించి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పాత్రను పోషిస్తూ నిర్ణ యాత్మక శక్తిగా ఎదిగారన్నారు. వ్యక్తిగతంగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్న పవన్‌కళ్యాన్ రాజకీ యంగా ప్రత్యా మ్నాయ శక్తిగా అవతరిస్తాడని రాబోవు ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధిస్తుందని పవన్‌కళ్యాన్ ముఖ్యమంత్రి పదవని అధిరోహి స్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలి - వైద్యసిబ్బంది



విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎంఇఒ కాశెప్ప

**యాడికి, మార్చి 14 ప్రభాతవార్త**

మండలంలోని ఆయా గ్రామాల్లో నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని మంగళవారం వైద్యసిబ్బంది తెలిపారు. యాడికి ప్రభుత్వాసుపత్రి ఆవరణలో వైద్యులు శ్రీనివాసులురెడ్డి, వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు ఖచ్చితంగా ఉపయోగించుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థి ఈ మాత్రల యొక్క విశిష్టతను తెలుసుకుని వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను క్షే త్రస్థాయిలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేష్, ఎంఇఒ కాశెప్ప, ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ, సిహెచ్ఒ జుబేదా, ఎంపిహెచ్ఇఒ శ్రీనివాసులు, వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ బహిరంగ సమావేశానికి స్థల పరిశీలిన

**ఓబుళదేవరచెరువు, మార్చి 14, ప్రభాతవార్త**

యువగళం పాదయాత్రలో భాగంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టపర్తి నియోజకవర్గం ఓడీచెరువు మండలంలో సాగనుంది. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మంగళవారం స్థానిక టిడిపి నేతలతో కలిసి విడిది, బహిరంగ సమావేశం నిర్వహించేందుకు మండలంలోని ఇనగళూరు, మిట్టపల్లి తదితర ప్రాంతాల్లో పర్యటించిన స్థలాన్ని ఎంపిక చేసినట్లు పరిశీలించారు. పల్లె వెంట మండల ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, నాయకులు కంచి సురేష్, చంద్రశేఖర్‌నాయుడు, రామానాయుడు, ఓబుళరెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు బహిరంగవేలం

**తాడిపత్రిరూరల్, మార్చి 14 ప్రభాతవార్త**

మండలంలోని గంగాదేవిపల్లి గ్రామంలో వెలసిన శ్రీగంగాభవాని దేవస్థానం ఆవరణలో బుధవారం ఉదయం 11 గంటలకు బహిరంగవేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుండి 2024 ఉగాది పండుగ వెనుక రోజు వరకు టెంకాయలు విక్రయించుకొను హక్కు, తలనీలాలు సేకరించుకొను హకు ్క, వసతి గదులు నిర్వహించుకొను హకు ్క, హోటల్ నిర్వహించుకొను హక్కు కొరకు వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనే వారు 20 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఇఒ తెలిపారు.

## నైట్ విజన్‌లో సంతృప్తి వ్యక్తం చేసిన డీఈవో



విద్యార్థినితో పుస్తకాన్ని చదివిస్తున్న డీఈవో యం.సాయిరాం

**అనంతపురం న్యూటౌన్, మార్చి 14 ప్రభాతవార్త**

నైట్ విజన్‌లో భాగంగా అనం తపురం జిల్లా విద్యాశాఖ అధికా రి యం.సాయిరాం మంగళ వారం రాత్రి రాప్తాడు మండలం హంపాపురం గ్రామంలో నైట్ విజన్ కార్యక్రమం నిర్వహించా రు. పదవ తరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్ళి వారు ఇంటి దగ్గర ఏ విధంగా చదువుతున్నారని ఆరా తీశారు. అలాగే విద్యా ర్థుల వర్క్, నోట్ బుక్‌లను చదివించారు. ఆ బుక్‌లను టీచర్లు కరెక్షన్ చేస్తు న్నారా? లేదా? అని కూడా ఆరా తీశారు. అలాగే 8వ తరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్ళి వారు బై జ్యూస్ ట్యాబులను వినియోగిస్తున్నారా? లేదా? అని ఆరా తీశారు. ట్యాబులను బాగా వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. పదవ తర గతి పరీక్షలు దగ్గర పడుతున్నాయని, అందువలన విద్యార్థులు సమయం వృధా చేయకుండా, సెల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండి బాగా చదువు కోవాలని విద్యార్థులకు సూచించారు. పిల్లలకు ఇంటి వద్ద చదు వుకోవడానికి మంచి వాతావరణం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. అయితే ఇప్పటి వరకు డీఈవో నిర్వహించిన నైట్ విజన్‌లో అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే హంపాపురం గ్రామంలో నిర్వహించిన నైట్ విజన్‌లో సంతృ ప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హంపాపురం హైస్కూల్ హెచ్ఎం బాల మురళీకృష్ణ, ఏపీవో నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బై జ్యూస్ ట్యాబుల వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టండి - హెచ్ఎంలు, టీచర్లకు డీఈవో ఆదేశం

**అనంతపురం న్యూటౌన్, మార్చి 14 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 21632 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు, 3991 మంది ఎనిమిదో తరగతి బోధిస్తున్న టీచర్లకు బై జ్యూస్ కంటెంట్ కలిగిన ట్యాబులను అందజే యడం జరిగిందని డీఈవో ఎం.సాయిరాం మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ ట్యాబులను సక్రమంగా వినియోగం కోసం తల్లిదండ్రులు, హెచ్ ఎంలు, టీచర్లు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యార్థులు బై జ్యూస్ కంటెంట్ కలిగినటువంటి ట్యాబులను దుర్వినియోగం చేసినట్లు తె లిస్తే సంబంధిత తరగతి బోధించే టీచరు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజల సమస్యలు తెలుసుకున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, మార్చి 14 ప్రభాతవార్త**



సమస్యలు తెలుసుకుంటున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

పట్టణంలోని 14, 17వవార్డుల్లో తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి మంగళవారం విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన ఇంటింటికి వెళుతూ ప్రజల యోగక్షేమాలు, వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వార్డులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు అక్కడే వున్న మున్సిపల్ సిబ ్బందిని సంప్రదించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో టిడిపి కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు, ప్రజలు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



విద్యార్థికి మాత్రలు వేస్తున్న దృశ్యం

**యల్లనూరు, మార్చి 14 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ లోకేష్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 19 అంగన్‌వాడి కేంద్రాలు, 17 స్కూళ్లు, ఒక కళాశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ మాట్లాడుతూ గోళ్లను చిన్నవిగా శుభ్రంగా వుంచుకోవాలన్నారు. ఎల్లప్పుడు శుభ్రమైన నీటిని తాగాలన్నారు. ఆహారాన్ని ఎప్పుడు కప్పి వుంచాలన్నారు. కూరగాయలు, పళ్లను శు భ్రమైన నీటితో కడగాలన్నారు. 1 నుండి 19 సంవత్సరాల కిషోర బాలులకు ఆల్‌బెండజోల్ మాత్రలను అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలకు పంపిణీ చేశారు. 2821 మంది పిల్లలకు గాను 2747 మంది పిల్లలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్‌లోని పిల్లలకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ మధుకుమార్, హెచ్ఎం మనోహార్, ఉపాధ్యాయులు, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, సచివాలయం ఎఎన్ఎం శ్రీదేవి, ఆశాకార్యకర్త పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్‌బెండజోల్ పంపిణీ



విద్యార్థికి ఆల్‌బెండజోల్ మాత్ర వేస్తున్న దృశ్యం

**యల్లనూరు, మార్చి 14 ప్రభాతవార్త**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని తిమ్మంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని విద్యార్థులకు మంగళవారం ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిడిఒ కొండన్న పర్యవేక్షించారు. అదేవిధంగా బుక్కాపురం సచివాలయాన్ని ఆయన సందర్శించారు. అలాగే బుక్కాపురంలోని ఎంపియుపి స్కూల్‌ను సందర్శించి అక్కడ పిల్లలు ఆల్‌బెండజోల్ మాత్రల వాడకంపై ఆయన ఆరా తీశారు.

## ఇంటికి వెలుగు ఇల్లాలే ఘనంగా మహిళా దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ నసీమా

**అమడగూరు, మార్చి 14 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపిడిఒ నసీమా, ఎపిఎం గోపాల్ మాట్లాడుతూ పిల్లలకు మంచి సంస్కరణలతో కూడిన విద్యను అందించాలన్నారు. అందులో తొలి ప్రయత్నం తల్లిదే వుండాలన్నారు. గురువు చెప్పింది ప్రతి ఒక్కటి వింటే మంచి భవిష్యత్తు వుంటుందని 1857లో మహిళలకు కనీసం ఓటు హక్కు కూడా వుండేది కాదన్నారు. ఓటు హక్కు, సమాన వేతనం కోసం అనేక ఉద్యమాలు చేశారని 1914 మార్చి 8న హక్కులు మహిళలు సాధించిన గుర్తుగా అప్పటి నుండి నేటి వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, పురుషులతో ఎందులోను తక్కువ లేరని ఆడ, మగ తేడా లేకుండా విద్య వైద్య క్రీడ రాజకీయం సమాజసేవ ప్రతి ఒక్కటిలోను మహిళలు ముందున్నారని వారు పేర్కొన్నారు. జ్యోతిప్రజ్వలన గావించి ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో అమృత మండల సమైక్య అధ్యక్షులు అనూష, కార్యదర్శి అనిత, కోశాధికారి కుమారి, అకౌంటెంట్ లక్ష్మీకాంతమ్మ, సిసిలు శంకర్‌నాయక్, హరిప్రసాద్, అశ్వర్థప్ప, రవీంద్ర, అనిమేటర్లు మల్లికార్జున, సోమశేఖర్, వెంకటశివ, సిద్దప్ప, మురళి, నాగరాజు, గీత, వాణి, వనజ, భాగ్యమ్మ, లక్ష్మీనరసమ్మ, విఒ లీడర్లు, సంఘాల సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రక్తహీనత అధిగమించినప్పుడే పరిపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది: డిపిఎంఓ కేసికే నాయక్



విద్యార్థులకు ఆల్‌బెండజోల్ సిరఫ్ వేస్తున్న డిపిఎంఓ

**ఓబుళదేవరచెరువు, మార్చి 14, ప్రభాతవార్త**

నులిపురుగుల నివారణతో రక్తహీనతను అధిగమించివచ్చునని తద్వార ఆ వ్యక్తికి పరిపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని డిపిఎంఓ డాక్టర్ కే చిన్నకుళ్లాయప్పనాయక్ తెలియచేశారు. మంగళవారం మండలంలోని అల్లాపల్లి ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని డిపిఎంఓ పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రక్తహీనతతో చాలామంది భాదపడుతున్నారన్నారు. రక్తహీనతను అధిగమించినప్పుడే ఆ కుటుంబం ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. చిన్నారులు, విద్యార్థులు, యువతీయువకులు రక్తహీనతను నివారించడానికి రూపొందించబడిన నులిపురుగుల నివారణ క్యార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి భానుప్రకాష్‌నాయక్, సిహెచ్ఓ శుభాషిణి, ల్యాబ్ టెక్నీషియన్ నరేంద్ర, అంగన్‌వాడీ కార్యకర్త షమీమ్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండ్లతోటలను పరిశీలించిన అధికారులు



తోటలను పరిశీలిస్తున్న అధికారులు

**యల్లనూరు, మార్చి 14 ప్రభాతవార్త**

మండలంలోని పండ్లతోటలను మంగళవారం అధికారులు పరిశీలించారు. ఇందులో భాగంగా జిల్లా ఉద్యాన అధికారి రఘునాథ్‌రెడ్డి, ఎడిహెచ్ నరసింహారావు, ఉద్యానఅధికారి ఫజులున్నీసాబేగంలు మండలంలోని దంతలపల్లి గ్రామంలో ఉద్యానశాఖ ఫ్యాక్‌హౌజ్, గొడ్డుమర్రిలో డ్రాగన్‌ఫ్రూట్ సాగుచేస్తున్న లోకేష్ అనే రైతు తోటను క్షేత్రస్థాయిలో పరిశీలించి అరటి, చీనీ, దానిమ్మ పంటల సాగు కాకుండా తక్కువ నీటితో డ్రాగన్ ఫ్రూట్ పంట సాగుచేయవచ్చన్నారు. డ్రాగన్‌ఫ్రూట్ సాగుకు సీజన్‌తో సంబంధంలేకుండా అన్ని రకాల నేలల్లో సాగుచేసి అధిక దిగుబడులు సాధించవచ్చని అధికారులు రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఒ హిమచందన, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై దుండగుల దాడి



పోలీసు స్టేషన్ ఆవరణలో బాధిత ఉపాధ్యాయులు

**యాడికి, మార్చి 14 ప్రభాతవార్త**

మండలంలోని వేములపాడు గ్రామ సమీపంలో మంగళవారం యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల వాహనంపై గుర్తుతెలియని దుండగులు దాడి చేసినట్లు ఉపాధ్యాయులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యాడికి – వేములపాడు మార్గమధ్యంలో కల్వర్టు వద్ద రోడ్డుకు అడ్డుగా ద్విచక్రవాహనాలు ఆపడం ఉపాధ్యాయులు వాహనంలో వెళుతుండగా ఆపి తీవ్రంగా దూషించి అద్దాలు పగలగొట్టి దాడికి పాల్పడి హత్యాయత్నానికి పాల్పడినట్లు ఉపాధ్యాయులు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. గత సంవత్సరంలో ఇలాంటి సంఘటన జరిగినట్లు వారు ఈ సందర్బంగా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## పిల్లలందరికి ఆల్బెండజోన్ ఇవ్వాలి

### :-డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ. ఐనోద్దీన్



ఆల్బెండజోన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటి డి.ఎం,హెచ్.ఓ

**తలుపుల, మార్చి15, ప్రభాతవార్త**

జాతీయ నులి పురుగుల దినోత్సవం కార్యక్రమంలో బాగంగా 1 నుండి 19 సంవత్సరం లోపు పిల్లందరికి ఆల్బెండజోన్ టాబ్లెట్స్ ఇవ్వాలని డిప్యూటి డి,ఎం,హెచ్,ఓ ఐనోద్దీన్ తెలిపారు. మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, కాలేజీలలో నులి పురుగుల నిర్మూలనకు జరుగుతున్న కార్యక్రమంలో డిప్యూటి డి,ఎం,హెచ్,ఓ పాల్గొన్నారు, మండల వ్యాప్తంగా 5962 మంది పిల్లలుండగా 5310 మందికి ఆల్బెండజోన్ టాబ్లెట్స్ జరిగిందని తెలిపారు. మిగిలిన పిల్లలందరికి 18వ తేదీ పంపిణీ చేయాలని క్రింది సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని కుర్లి, రెడ్డివారిపల్లి, వేపమానిపేట, యరసానిపల్లి పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలలో జరుగుతున్న పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం




ప్రభుత్వ జూనియర్ కళాశాల

**అమడగూరు, మార్చి 14 ప్రభాతవార్త**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున న్నట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్, డిఒ వెంకటరమణ తెలిపారు. వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 110 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరవుతారన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 139 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. ఈ పరీక్షలు ఈ నెల 29వతేదీ వరకు జరగనున్నాయన్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు పరీక్షకు అరగంట ముందు హాజరు కావాలన్నారు. తహశీల్దార్ రెడ్డిశేఖర్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రం చుట్టూ వంద మీటర్ల వరకు 144 సెక్షన్ అమలులో వుంటుందన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరగనున్నట్లు వారు తెలిపారు.

## 19న జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో డ్యాన్స్ పోటీలు

**తాడిపత్రిఅర్బన్, మార్చి 14 ప్రభాతవార్త**

తెలుగుసినిమా నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన సందర్బంగా తెలుగుదేశంపార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 19వతేదీ ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో త్రిబుల్‌ఆర్ సినిమాలోని నాటు నాటు పాటకు డ్యాన్స్ పోటీలు నిర్వహించనున్నారు. 16 సంవత్సరాల వయసు గల పిల్లలు ఈ పోటీలో పాల్గొనవచ్చున్నారు. పాల్గొనే పిల్లలు జంటగా (ఇద్దరు) రావాల్సి వుంటుందన్నారు. మొదట పేర్లు నమోదు చేసుకున్న 10 మందికే అవకాశం వుంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందచేయడం జరుగుతుందని తెలియచేశారు. పోటీలో పాల్గొనే వారు 9441145966, 7998799499కు ఫోను ్ల చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## కమనీయం శ్రీలక్ష్మీవేంకట రమణుని కల్యాణం



శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటరమణస్వామికి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**యల్లనూరు, మార్చి 14 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా మంగళవారం స్వామివారి కల్యాణోత్సవం కన్నులపండువగా జరిగింది. రాత్రి మంగళవాయిద్యాల నడుమ, సుగంధపుష్పాలతో శాస్త్రోక్తంగా వేదపండితులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటరమణస్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని కుప్పా వెంకటరామయ్య కుమారులు, కుమార్తెల ఆధ్వర యంలో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో సా ్వమివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి గజవాహనంపై మెయిన్‌బజార్, పాతపేట, కొత్తపేట పురవీధుల్లో అంగరంగవైభవంగా మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.